# ఏదీ ఇలలోన అసలైన న్యాయం?

రచన :
ఎస్. భవానీరాజ్

ఆరోజు దీపావళి పండుగ. నల్లగా వ్యాపించిన అమావాస్య చీకట్లమధ్యలో దీపాలు కాంతివంతంగా మెరుస్తున్నాయి. టపాకాయలు పెద్దశబ్దాన్నిచేస్తూ ప్రేలుతున్నాయి. ఆ వేడుకలో భాగం పంచుకోవాలని నాకు ఆశగా వుంది. కానీ నిన్న జరిగిన సంఘటన గుర్తుకొచ్చి నా మనస్సు బాధగా మూలిగింది. ఆ దృశ్యం మాటిమాటికీ నా కళ్ళముందు సినిమాదీపంలాగా కదలసాగింది.

* * *

ఒరేయ్ ఈరిగోడా! ఆ పిలుపువిని ఉలిక్కిపడి చూసాను. దూరంగావున్న చెట్టుక్రింద చాలామంది జనం గుమికూడి వున్నారు. సంగతి తెలుసుకుందామని నేనూ ఆ చెట్టుదగ్గరకు వెళ్ళాను, పక్కనున్న ఒక అతనిని ఆపి గొడవ ఏమిటి? అని అడిగాను. అందుకతను-

ఈదొంగముండ రహస్యంగా ఈరిగోడితో కలసి ఆ కనిపించేతోటలో తిరుగుతుంటే చూసాం. ఎంత ధైర్యం?

ఆమాటలువింటూ పక్కకు తిరిగి చూసిన నాకళ్ళు పెద్దవైనాయి. అక్కడ సుజాత. సుజాత ఒక టీచరు కూతురు. పదవతరగతి ఫస్టుక్లాసులో పాసైన సుజాత, ఇంటర్మీడియట్ ప్రైవేటుగాచదివి సెకండ్క్లాసులో పాసైన సుజాత నేడు తప్పు చేసిందని ఆవూరివాళ్ళు అంటుంటే నమ్మశక్యంకాలేదు.

మీరు పొరపాటుగా చూసుంటారు. సుజాత అలాంటిది కాదు అన్నాను. తెల్లంగా వుండేవన్నీ పాలు అనుకొంటారయ్యా మీలాంటివారు. తక్కువ కులంవాడితో తోటలలో తిరగడం ఏమిటయ్యా? ఇది వూరా, అడవియా? వాడ్ని మాకందకుండా మాయం చేసిందయ్యా. వాడు దొరికివుంటే ఈరోజు పొగరంతా దించేవాడ్ని.

అసలు అతడు ఎవరు? ఏవూరు అతనిది?

వాడే ఆ ఈరిగోడు శేఖర్ అన్నాడు, ఆవూరిలో వున్న రెడ్డి ఒకడు.

శేఖర్! పదవతరగతిలో సుజాత క్లాస్మెట్. క్లాసులో చదువులో పోటీగావుండే శేఖర్ ఇలా తిరుగుతున్నాడా! ఆమాట అనుకుంటే నమ్మకం కలగలేదు.

పరాయివూరి ఈరిగోడు ఈవూళ్ళోకివచ్చి ఈ దొంగ ముండతో తిరుగుతుంటే....

అతనిమాటలు పూర్తికాకుండానే సుజాత 'ఆగు' అని గట్టిగా అరిచింది. అంతవరకూ మౌనంగా తలవంచుకొని వున్న సుజాత అలా అరవడంతో అందరూ వింతగా చూడసాగారు.

'ఆగు!' శేఖర్గురించి ఇంకొక్కమాట అన్నావో మర్యాద దక్కదు, జాగ్రత్త!

చూడవయ్యా! అది ఎలా బరితెగించి మాట్లాడుతున్నదో, న్యాయం మీరే చెప్పండి. చేసిందిచాలక వాడ్ని వెనుకేసుకొస్తుంది, చేసినతప్పుకి ఏడవకుండా ఇంకా తక్కువ కులంవాడ్ని వెనుకేసుకొస్తూ సమర్థిస్తున్నది.

ఇంకోసారి తక్కువకులంవాడు అన్నావో నీ ఒంట్లో ఎముకలుండవు గుర్తుపెట్టుకో. నీలాంటివాళ్ళే అంటరానివాళ్ళు, న్యాయం కావాలా మీకు. సిగ్గులేదు. న్యాయదేవత పేరు పలకడానికి. మీపొలం దున్నేది వాడే. మీ పశువులను మేపేది వాడే. మీపొలాలలో నీరు పట్టించేది వాడే. నాట్లు వేసేది వాడే. వాడే లేకుంటే నీపరిస్థితి ఎలావుండేదో ఒక్కసారి ఊహించుకో. వాళ్ళు పడే శరీరకష్టంవల్ల మీ పొట్టలు నిండుతున్నాయి. వాళ్ళ శరీరంనుంచి రాలే ప్రతి చెమటబిందువు మీ స్వార్థానికి వుపయోగపడుతున్నది. వాళ్ళు పెట్టేకూడుతింటూ, వాళ్ళపై అజమాయిషీ చెలాయిస్తున్న మీకు అంటరానివాళ్ళు అన్నసంగతి గుర్తుకు రాదు. వాళ్ళ శ్రమను దోచుకుంటూ వాళ్ళపై అజమాయిషీ చెలాయిస్తూ, వారిపొట్టలు నింపటానికి శ్రమకుతగ్గ ఫలితం ఇవ్వని మీరు న్యాయాన్నిగూర్చి మాట్లాడటమా? ఆ అర్హత మీకు లేదు. ఊపిరి పీల్చుకోవడానికన్నట్లు రెండు నిముషాలు ఆగింది. అందరూ కళ్ళు అప్పగించి చూడసాగారు.

వాడితో తిరిగిందిచాలక బరితెగించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అంత మంచిదికాదు.

హూ! మంచి, చెడులమధ్య భేదం మీకు తెలుసా! అసలు మంచి అనేపదానికి అర్థం చెప్పండి చూద్దాం. అమాయకంగావుండే ఇద్దరిమధ్య సంబంధాలను అంటగట్టడం మంచిదా! వాళ్ళమీద ఇంట్లోవాళ్ళకి, వీధులోవాళ్ళకి పుకార్లు కల్పించి చెప్పడం మంచిదా! వీధిలోకివస్తే డివిచ్ఛలవిగా




శ్రీ లక్ష్మి వారి వెట్ గ్రైండర్స్

గత 22 సంవత్సరాల నుంచీ

ప్రసిద్ధి చెందినది.

Phone : 31689

SRI LAKSHMI INDUSTRIES

25, Devanga High School Road, COIMBATORE- 641 002.

పాటలు పాడుతూ, మాటలతో వాళ్ళమనసులను బాధించడం మంచిది కదూ! ఏది మంచిది? డబ్బుకోసం అమాయకంగా వున్న అమ్మాయిని పిచ్చిదని పుకార్లు పుట్టించి పెళ్ళిగాకుండా చేసి ఆదర్శం అన్న ముసుగును తగిలించుకొని లలితను పెళ్ళిచేసుకోవడం మంచిది కదూ? డబ్బు చేతికి అందగానే భార్యకు పుట్టింట్లోవుంచి హరిజన యువతితో సంబంధం పెట్టుకోవడం మంచిది కదూ! ఆ హరిజన యువతి అంటరానిది కాదా! మరి ఆ అంటరాని దానితో సంబంధం పెట్టుకోవడం మీరు చేస్తున్న మంచిపనికదూ! మీ అవసరాలు తీర్చేటప్పుడు వాళ్ళ కులం, గోత్రం, అంటరానితనం గుర్తుకు రావు. కానీ అవసరంతీరాక, మోజుతగ్గాక కులం గుర్తుకు వస్తుంది. ఇది మీ మంచితనానికి నిదర్శనం పాపం. మీ అణువణువు మంచితనమే నిండివుంది. మీరు చాలా దయార్ద్రహృదయులు కదూ!

మా కంటె ఆ మాదిగోడే మంచివాడా! మాకంటె వాడేం బాగున్నాడు. హద్దులుమీరి మాట్లాడటం!

మీకు అంత మంచిది కాదేమో! కులం, మతం అనేది మనం ఏర్పరుచుకున్నది. వృత్తినిబట్టి ఏర్పడిన కులాలు ఈనాడు దేశసమైక్యతనే విచ్ఛిన్నం చేస్తున్నాయి. మీకులం గొప్పదని వాళ్ళకులం తక్కువని మీరు ఎలా చెప్పగలరు! అందుకు నిదర్శన మేముంది? కులంలోను, గుణంలోను, ఆతను మీకంటె ఎన్నో రేట్లు గొప్పవాడు. రంగులో గొప్పదనం లేదు. తెలుపైనా, నలుపైనా ఒకటేనండి. తెలుపు, నలుపు భేదాలు మనసుకుండాలిగానీ శరీరానికి అంటవు. ఎవరెన్నిమాటలన్నా, స్కూలు మానుకోమని ఒత్తిడి ఇంట్లో పెరిగినా, పొట్ట నిండటానికి నాలుగు మెతుకులు పెడుతున్న హాస్టలులో సీటు పోయిన నాకోసం వాటి నన్నింటిని భరించాడు. లెక్కలు రావడంలేదంటే స్కూలుకు ముందుగావచ్చి చెప్పాడు. మనుషులమనస్తత్వాలను అర్థం చేసుకొని మెలిగాడు. ఏనాడూ ఎవ్వరి మనసునూ నొప్పించని శేఖర్, మీకంటె ఎన్నోరేట్లు గొప్ప అని నేను చెప్పనవసరంలేదు. అది మీకే తెలుసు. కానీ తమకులం గొప్పదని అతడి మంచితనాన్ని అంగీకరిస్తే మీహోదా తగ్గుతుందని భావించడం మీ సంకుచిత మనస్తత్వం తెలుపుతుంది. నన్ను దొంగముండ అన్నారుకదూ! దొంగ లెవరో దొరలెవరో మీకే తెలుసు. పదిమంది వున్నపుడు నేను శేఖర్‌తో మాట్లాడితే అది తప్పు. కానీ పెళ్ళి అయిన రెడ్డి పరాయి మగవాడిభార్యతో ఎలా తిరిగినా అడిగేవారు లేరు. అది తప్పుకాదూ!

అతడు రెడ్డి!

హుఁ! రెడ్డికి ఒకన్యాయం. గిరిజనుడికి ఒకన్యాయం. పదినిమిషాలు కనిపిస్తే అందరిముందు మాట్లాడటం నేరం కదూ! చాటుమాటుగా వ్యవహారాలు నడిపితే అది న్యాయం. ఎందుకంటె అతడు రెడ్డి. మీకులం కాబట్టి అతడు ఎన్ని నేరాలు చేసినా కప్పి పుచ్చుకుంటారు. కట్టుకున్న పెళ్ళానికి అన్యాయం చేస్తే దాన్ని అడిగేవాడు లేడు. డబ్బున్నవాడే మీకు ఇష్టం. డబ్బున్నవాడికి ఒక రీతి, డబ్బు లేనివాడికి మరోరీతి. హరిజనుడైన రాముని వ్యతిరేకించినవాళ్ళు అతడు ఇంజనీర్ అయ్యేసరికి గౌరవిస్తున్నారు. క్షణక్షణానికి నిర్ణయాలు మార్చుకొనే మీకు న్యాయం గూర్చి తెలుసా! శేఖర్ పొగరు మీరు అణగద్రొక్కుతారా! అతడికి పొగరు లేదండి. మీనుంచి పారిపోవాల్సిన పిరికితనం అతడికి లేదు. అతడ్ని ఎవ్వరూ ఏం చెయ్యలేరు. నేరంచేస్తే శిక్షించటానికి న్యాయస్థానాలున్నాయి. అంతేగానీ చట్టాన్ని మీచేతుల్లోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయి.

ఆ ఊరిగోడ్ని అంటె నీకెందుకు అంత కోపం?

ఎందుకంటే ఆ ఊరిగోడికి కాబోయే భార్యని నేనే కనుక.

వాడికార్యమైతే వాడితో నీవు వెళ్ళరాదు. ఇక్కడ ఈ రంకు సాగించడం ఎందుకూ?


మీ కళ్ళకు చత్వారీ యేమన్నా వచ్చిందేమో? రంకంటే మీరు శారీరక సంబంధాలు వున్నట్లు వూహించడమే కదూ! కానీ మామధ్య మానసికంగా అనుబంధం వున్న మాట నిజమేకానీ మీరూహించినవి మామధ్య లేవు. శేఖర్‌ను తన్నాలనుకుంటే నేను బ్రతికుండగా జరుగదు. మీతో మాటలు అనవసరం, వస్తా.

* * *

సుజాతా, సుజాతా?

సంజీవ్‌గారా? ఏమిటో ఇలా దయచేసారు!

నువ్వు అలా మాట్లాడటం ఆశ్చర్యంగా వుంది. సమాజాన్ని ఎదిరించడం, స్వతంత్రంగా జీవించడం అనుకున్నంత సాధ్యంకాదు సుజాత. కులాలు లేవని అవన్నీ మనం కల్పించుకున్నవని అందరికీ తెలిసిన ఆ భేదాలను రూపుమాపడం సాధ్యపడదు! అనవసరంగా గొడవలలో చిక్కుకోవడం ఎందుకు. మనిషికి ఆదర్శాలు వుండవచ్చు, కానీ అవి ఈకాలంలో పనికిరావండి, పదిమందిని ఎదిరించి బ్రతకడమంటే చాలాకష్టం. మీరు బాగా ఆలోచించండి. మీరు తీసుకొనేనిర్ణయం మీకుటుంబ భవిష్యత్తును మార్చి వేస్తుంది సుజాత. నువ్వు వేసే ప్రతీఅడుగు నీ జీవితాన్ని ఒకే మలుపు తిప్పుతుంది. శేఖర్ మంచివాడే కాదనను. కానీ మీరు ఇంటర్‌క్యాస్టు మ్యారేజ్ చేసుకుంటే మీ పిల్లల భవిష్యత్తును ఆలోచించారా! మనిషికి మానసికసౌందర్యం



TEL: "TITONI" Phone: 23467
TITONI KNITTING CO, TIRUPUR - 638 602.

ముఖ్యమే. మీకు పుట్టేపిల్లలు నల్లంగావుంటే వాళ్ళకి పెళ్ళి చేయడం ఎంత కష్టమో ఒక్కక్షణం ఆలోచించు. అందుకే బాహ్యసౌందర్యాన్నికూడా చూడాలి.

లతీఫ్‌గారూ ! మీరు చెప్పింది అంతా నిజమే. కానీ నా జీవితంలో నేను అనుకున్నదేదీ జరుగలేదు. ఇంటర్‌లో బై. పి. పి. గ్రూఫ్ ఎత్తుకోవాలని, డాక్టర్ కావాలని ఎన్నో అనుకున్నాను. నాజీవితంలో కోరుకున్న మొట్టమొదటిది అది. నాదురదృష్టంకొద్దీ ఆకోరికను చంపుకోవాల్సి వచ్చింది. జీవితంలో చదువు ఒక మెట్టు, పెళ్ళి మరో మెట్టు. నేను కోరుకున్న చదువు నా నుంచి దూరమై పోయింది లతీఫ్‌గారూ. ఇక నాకు మిగిలింది నేను కోరుకున్నవ్యక్తిని పెళ్ళి చేసుకోవడం, అదీ దూరమైతే నా జీవితంలో మిగిలింది ఏముంది?

మానసికంగా మామధ్య అనుబంధం వున్నమాట నిజమేనండి. శరీరసౌందర్యాన్నిచూసి ప్రేమించాను అనడం ఆకర్షణ. ఆసౌందర్యం తగ్గాక ఆకర్షణతగ్గి జీవితాలు దుర్భరమవుతాయి అది నిజమైన ప్రేమకాదు. అది వ్యామోహం. కానీ మేము మానసికంగా ఎంతో దగ్గరైనాము. శారీరక సంబంధాలు మామధ్య లేవు. హద్దులుమీరి ప్రవర్తించడం అంటే శేఖర్‌కు అసహ్యం. నాకు ఆదర్శాలు అంటూ ఏమీలేవు, నేను అతడ్ని పెళ్ళి చేసుకోవాలనుకున్నది ఇష్టంతోనే. దానికి ఆదర్శమనే ముసుగు తగిలించుకోలేను. పదిమందిని ఎదిరించి బ్రతకడం కష్టమే. కానీ ఆ పదిమంది మంచివారైతే ఆనిర్ణయం మార్చుకోవచ్చు. కేవలం ముఖస్తుతిమాటలతో మనిషిని ఉబ్బించి రహస్యాలను బయట పెట్టించేవాళ్ళే ఎక్కువ. మా పక్కింటి రాధిక చూడండి. నా దగ్గర శేఖర్ చాలా మంచివాడు, రూపంలో ఏముంది. నల్లగావున్నా పర్వాలేదుకానీ గుణం మంచిదై వుండాలి, నువ్వు అతడ్ని త్వరగా మేరేజి చేసుకో అని నన్ను ప్రోత్సహించింది. శేఖర్‌తో షికార్లకి వెళ్ళవు. ఈ వూరి వాళ్ళకు భయపడటం ఏందుకు అని ధైర్యంగా మాట్లాడింది. ఈనాడు శేఖర్‌తో ఐదునిమిషాలు మాట్లాడితే సునందతో ఏమి చెప్పిందో తెలుసా లతీఫ్‌గారూ !

నీవైనా సుజాత మనసును మార్చకూడదా? శేఖర్ ఏం బాగుంటాడు. అతనితోకలిసి తిరిగేదెందుకు అని అన్నదట. ఒకేమనిషిదగ్గర ఒకేరీతితో మాట్లాడే ఈ మనుషుల కోసం నా శేఖర్‌ను నేను దూరం చేసుకోలేను లతీఫ్‌గారు. నాక్కావాల్సింది రూపంకాదు. మనిషిని మనిషిగా గౌరవించగల మనస్తత్వంగల మనిషి. హృదయంలోని కష్టాల్ని, బాధలను అర్థం చేసుకోగలవ్యక్తి. మమతానురాగాలతో భావించేవాడు. అంతేగాని మోసగాళ్లు, ముఖస్తుతి వాళ్ళను నేను కోరుకోవడం లేదు. నేను కోరుకొనే లక్షణాలన్నీ శేఖర్‌లో కనిపించాయి. అందుకే అతడ్ని ఇష్టపడుతున్నాను. పరిస్థితులను ఎదుర్కొనేగుండె ధైర్యాన్నీ నా శేఖర్ దయవల్ల నేను పొందగలిగాను. నేను వేరొకరికి తలవంచే పరిస్థితికి రాను. అలాంటి సమయమే తటస్థిస్తే నా శేఖర్‌కోసం ప్రాణాల్ని ఇవ్వడానికి సిద్ధంగా వుంది ఈ సుజాత. ఇక నాకళ్ళలో నీళ్ళు ఎందుకు తిరుగుతున్నాయంటారా !

ఏడ్పులోనే రిలీఫ్ వుందని కనుక్కోగలిగాను, వూరి వాళ్ళు మాట్లాడేమాటలు శూలాలులాగా హృదయంలో గుచ్చుకుపోతుంటే నే నేరం చెయ్యలేదు అని మనసు పడు



కావలెను

చిరకాలముగా మేము తయారుచేస్తున్న ఆర్ట్, సిల్క్, జముకాళాలు, నూలు జముకాళాలు, కలర్ బెడ్‌షీట్స్ వగైరాలకు ఆర్డరు బుక్‌చేయుటకు మంచి అనుభవస్తులైన వారినుంచి కమిషన్ పద్ధతిపైన దరఖాస్తులు కోరబడుచున్నాము.

: వివరములకు :

Phone: 731 P. B. No. 61

**Kumareshan Textiles**

PALANI ANDAVAR KOIL ST. BHAVANI - 638 301.

తున్న వేదనకు చిహ్నంగా ఆ కన్నీళ్ళు కళ్ళలో నిలిచాయి. వీధిలోకి రావాలంటే ఎంతబాధగా వుంటుందో చెప్పలేను లతీవ్. అనుకున్నంత కట్నం ఇవ్వలేదని భార్యని పుట్టింటికి పంపక. కవీసం తండ్రిశవాన్ని కడసారిగా చూడను కూడా పంపని ఓ కసాయివాడు నన్ను! వీధిన పోతుంటే, 'పోయి పోయి మాదిగోడుపక్కన పడుకోవడం' నా కిష్టం లేదు అవి అన్నాడు. అయన ఎవరు? నేనెవరు. ఆయన ఇష్టా ఇష్టాలతో నాకేం పమంది చెప్పండి. మీరు ఆ రోజు చెట్టుదగ్గరకు వచ్చేముందు మదమెక్కిన పశువుల్లాగ ప్రవర్తిస్తున్న ఒకరెడ్డి ఏమన్నాడో తెలుసా లతీవ్? కన్నూ మిన్నూ కానరాకుండా తోటలో కడుపు చేయించుకోవాలని మాదిగోడ్ని ఎంటేసుకొని తిరుగుతున్నావా? నీకంత కోరి కగావుంటే మాలో ఒకడ్ని ఎంచుకో అంటే అందరూ నవ్వారు. ఆమాటలకు మనసు గాయపడదా చెప్పండి? కేవలం శారీరకవాంఛలతో తిరగడం ప్రేమ అవుతుందా? అది తెలిసే నేను హద్దులుమీరి ఎందుకు ప్రవర్తిస్తాను? ఎన్నో నవలలు చదివాను. నవలలు మనసులను కలలలోకి తీసుకెళ్తాయని, అవి అన్నీ నిజంకాదని కల్పితగాథలని నాకు తెలుసు. నాగరికత పేరులో మితిమీరిపోతున్న ఫ్యాషన్‌తో పదిమందిని అకర్షించాలని ప్రయత్నాలుచేసి మోసపోయ్యేవాళ్ళ జీవితాలు ఈదేశంలో చాలావున్నాయి. అన్నీ తెలిసేకాలంలో నేను ప్రవర్తించను. మంచినీరు తీసుకు రామ బోరింగ్ దగ్గరకు వెళ్తుంటే అన్నికళ్ళూ నన్నే చూస్తుంటాయి. వింతమృగాన్ని చూస్తున్నట్టు ఆశ్చర్యంగా

## ఈ సమాజం ఇంతే!

కన్ను తెరిచినా, మూసినా
కన్పించేది గాఢాంధకారమే!
మామూలు గాఢాంధకారం కాదు సుమా!
దారిద్ర్యపు కారు చీకటి!
రేపన్న దే లేక, నేటికి
జానెడు పొట్టసైతం నిండక
అల్లాడిపోతోంది శ్రామిక జనావళి
మామూలుగా కాదు సుమా!
ఎండిన డొక్కల ఆక్రందనలతో!
మున్ముందు ఏదో ఆశాకిరణం
వెలుగు చూపుతుందనే వెర్రి ఆశతో
ఇకనైనా సమాజం మారకపోతుందా
అనే పిచ్చినమ్మకంతో 'మీనమేషాలు'
లెక్కించే ఓ శ్రామికుడా...!
నీదొట్టిభ్రమ...!
ఈ సమాజం ఇంతే!

—రాజశేఖర్.


NOVEL DIAMONDS
NOVEL DIAMOND WORKS

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.
అన్నివిధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును.

: వివరములకు :

Phone No. 27468

**Novel Diamond Works**

7-A/2, North Sowrastra St : : TIRUCHIRAPALLI - 620 008.

## మీకు తెలుసా?

1. మనదేశంలో 'రోజ్ సింక్ సిటీ'గా పేరొందిన నగరం ఏది?
2. మనదేశంలో మొట్టమొదటిసారిగా రైలు ప్రయాణించిన తేదీ (B) దూరం?
3. భారతదేశంలో మొదటి ఆటం ఎనర్జీ ఎచట నెలకొల్పబడింది?
4. రివాల్వర్ కనిపెట్టినవా రెవరు?
5. పసిఫిక్ మహాసముద్రం పొడవు ఎంత?
6. భూమి పుట్టిన దెప్పుడు?
7. ప్రపంచమునందు గల పొడవైన నది ఏది? ఎచ్చట నున్నది?
8. ప్రపంచమునందుగల పెద్ద దీవి ఏది?
9. భారతదేశంలోకెల్లా పొడవైన వంతెన ఏది?
10. 'లాండ్ ఆఫ్ ది రైజింగ్ సన్'గా పేరొందిన దేశం ఏది?

సేకరణ: ఎస్. శివానందనరెడ్డి.

(జవాబులు- 92-వ పేజీలో)

నోళ్ళు వెళ్ళబెడతారు, నేను ఏదో నేరం చేసినట్లు. కానీ లతీఫ్ నన్ను విమర్శించేవారిలో ఒక్కరికి ఐన సంస్కారముందా? న్యాయాన్యాయాలు తెలిసినవాళ్ళు ఎవరున్నారు?. ధర్మం, న్యాయం అనేపదాలకు నిర్వచనం తెలుసా? దళారి పనిచేస్తూ ప్రజలపొట్టలు కొడుతున్నాడు ఒక రెడ్డి. స్కూలు కట్టను లక్షరూపాయలు ప్రభుత్వం ఇస్తే ఇరవై వేలతో స్కూలును నాలుగు సంవత్సరాలకు కట్టించి మిగిలిన డబ్బును స్వాహాచేసాడు మరో రెడ్డి. నాలుగుసంవత్సరాలకైనా ఆ స్కూలు ఎందుకు కట్టారో తెలుసా లతీఫ్. కలెక్టరు ఈవూరు వస్తుందన్నవార్త విని పైన సిమెంటుతో పూత వేయించాడు. వానవస్తే అంతా వురుసే. స్కూలు కట్టినతరువాత ఇంజనీరు వచ్చేదానినిచూసి ఇది బాగా కట్టబడింది. దీనివల్ల పిల్లలకు ప్రమాదం లేదని సర్టిఫికేట్ ఇవ్వాలి. కానీ జరిగింది ఏమిటి? ఇంజనీర్‌కు డబ్బులో వాటాయిచ్చి నోరు మూయించారు. ఊర్లో లైబ్రరికోసం నాలుగులక్షలు ప్రభుత్వం యిస్తే కలెక్టరుచేత శంకుస్థాపన చేయించి దాన్ని వదిలేసి గాలివానకు పడిపోయిందని చెప్పారు.

అక్కడ లైబ్రరి కట్టలేదు. మరి ఆడబ్బు ఏమైనట్లు? ఎవరిస్వార్ధానికి వుపయోగపడింది. శివుడి దేవాలయం నిర్మించాలని దేశాలు తిరిగి భక్తుడిలా నమ్మించి లక్షల రూపాయలు విరాళాలు దండి రెండు వేలతో దేవాలయాన్ని పూర్తిచేసి మిగిలిన డబ్బును బ్యాంకులో వేసి విలాస జీవితాన్ని గడుపుతున్నాడు మరోవ్యక్తి. మరి ఇవన్నీ అన్యాయాలు కాదు? వాటినిగూర్చి ఎవ్వరూ పట్టించుకోరు. ఆ నేరాలను చేసినవారిని శిక్షించరేం? ప్రేమించడం నేరం అని శేఖర్‌ను తంతామని ప్రయత్నించేవాళ్ళు ఈ నేరాలను చేసినవారిని చట్టానికి పట్టివ్వరు. శేఖర్‌ను తన్నాలంటే లతీఫ్‌గారూ! ఈ వూరివాళ్ళు నేరాలను చేసినవారిని రక్తం కారేవరకు తన్నాలండీ! ఆ పని చేసిననాడు వాళ్ళు నిజమైన మనుషులు. కానీ వాళ్ళు ఆపని చేయరు. ఎందుకంటే ఈ వూరివాళ్ళు అందరం చేసేపని ఇదే కాబట్టి. అందరు రెడ్లు కాబట్టి. డబ్బున్నవాడే ఈ లోకంలో గౌరవంగా బ్రతకగలడు. కులపిచ్చి ఇక్కడ బాగా రేగింది. స్కూలులో సిన్సియర్‌గా పాఠాలుచెప్తే అతనికి విలువలేదు. ఎందుకంటే అతరు రెడ్డికాదు కనుక. ఈకాలంలో నేరం చేసినవాడికి చేయనివాడికి ఒకే శిక్ష. న్యాయం నశించింది. అధర్మం పెచ్చు పెరిగింది. అవినీతి ఆవిర్భవించింది. ఏది న్యాయమో ఏది అన్యాయమో తెలుసుకోవాల్సిన అవసరం తగ్గిపోయింది. డబ్బున్నవాడు కనిపిస్తే అదే న్యాయం. చూడండి లతీఫ్‌గారూ! ఎవరో ఏదో అంటారని ముందుకు వేసిన అడుగు వెనుకకు తీయలేను. మీరు నా మంచికోరి చెప్పినందుకు చాలా థ్యాంక్స్. అటు చూడండి, రేడియోలో ఏంపాట వినిపిస్తుంది అన్నది సుజాత.

అప్పుడే రేడియోలో 'ఏది ఇలలోన అసలైన న్యాయం, చెప్పగలిగేది కనరానిదైవం' అనేపాట మొదలైంది. తల ఎత్తి సుజాతకోసం చూచాడు. సుజాత నవ్వుతూ వెళ్ళిపోతున్నది. ఆనవ్వు లతీఫ్! ఏది ఇలలో సరియైన న్యాయం అని ప్రశ్నిస్తున్నట్టు వుంది.